దేశంలో ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉందని నిపుణులు ప్రత్యేకంగా చెప్ప నవసరంలేదు. ఎప్పటికప్పుడు పెరిగి పోతున్న ధరలే దీనికి నిదర్శనం. ఈ పెరుగుదలల ప్రభావాలు సామాన్యప్రజలకి బాగా తెలుస్తాయి. ఆర్థికమాంద్యం ఎటువంటిదో అంతత్వరగా తెలియదు. వస్తువుల విలువలు అధికమయిపోవటం, వ్యాపారంలో బకాయిలు పెరిగిపోవటం ఆర్థికమాంద్యాన్ని సూచిస్తాయి. కొన్నిరకాల నిత్యావసర వస్తువులు అమ్ముడుపోక వాటిని తయారుచేసే వారు తగ్గింపుధరల ప్రకటించటం లేదా అమ్మకాలని పెంచటంకోసం కొన్ని ఉపాయాలని అవలంభించటం మామూలు జనంకూడా గమనించ వచ్చు ఆర్థికమాంద్యంవలన కలిగే పరిణామాల తీవ్రత క్రమంగా కాని బయటపడదు. పెట్టుబడి తగ్గిపోతే నిరుద్యోగ సమస్య మరింత భయంకరమవుతుంది. రాబోయే కాలంలో ఈ సమస్య పరిణామాలు ఎటువంటివో తెలియగలవు. రిజర్వుబాంకు నిపుణులు తమ నివేదికలో పయిన చెప్పిన ప్రమాదాలని సమీక్షించారు. నేటి సంక్షోభాన్ని తగ్గించటానికి ఈ నివేదికలో వారు కొన్ని సూచనలు చేశారు. వ్యవసాయం, ఇంధనాలు, ఎరువులు, రవాణా మొదలయిన రంగాలలో పెట్టుబడి అధికం చెయ్యాలని రిజర్వుబాంకు నిపుణులు అంటున్నారు. వ్యవసాయ రంగంలోని వనరులని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని కూడా వారు సూచిస్తున్నారు. ప్రపంచం అంతటా పెట్రోలు లేక చమురు కొరత ఫలితంగా ఏర్పడిన సమస్యలు భారతదేశం దిగుమతుల ధోరణిమీద తమ ప్రభావాన్ని చూపిస్తున్నాయి ప్రస్తుతపు పరిస్థితులలో ముడి సరుకు ఎగుమతులకవకాశాలు ఎక్కువ అవుతున్నాయనిపిస్తుంది. భారతదేశం తన ముడి సరుకులని ప్రపంచం అంతటికీ ఎగుమతి చేస్తోంది. రిజర్వుబాంకు నివేదిక తూర్పు యూరోపు దేశాలతో వ్యాపారం ప్రయోజనకరం అని సూచిస్తోంది. ఎగుమతులకి మంచి ధరలు గిట్టినట్లయితే ఎవరికి ఎగుమతిచేసినా ఫరవాలేదు. రిజర్వుబాంకు నివేదిక పేర్కొన్న రంగాలలో పెట్టుబడి అభివృద్ధి కావటానికి భారతదేశం తన ఎగుమతులని వాడుకొనటం మంచిది.

చీరాల తాలూకాలో ప్రత్తి పంటకు యూరియా పంపిణీ

చీరాల, డిసెంబరు 7 : ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్, చీరాలలోని ప్రత్తి విభాగానికి చెందిన వ్యవసాయడిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. కోటేశ్వరరావు. చీరాల తహసీల్‌దారు శ్రీ టి. లక్ష్మయ్యలతో కలసి, చీరాల తాలూకా, నాగులపాలెం, పర్చూరు, ఎర్రంవారిపాలెం, నూతలపాడు, దగ్గుపాడు, ఇంకొల్లు, గొమాలలోని ప్రత్తి పొలాలను, ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు.

వర్షాలు సకాలంలో రాని కారణంగా ఆగస్టులో వేయవలసిన ప్రత్తి, సెప్టెంబరు నెలాఖరుదాకా వేయలేదు. దీనికితోడు రైతులకు కావలసిన ఎరువులుకూడా అభ్యం కాలేదు. నాగార్జునసాగర్ కాల్వల క్రింద పున్న పొలాలలో నీరు విలువబడివుండటంకూడా జరిగింది. అందువలన కొన్నిచోట్ల కలుపుమొక్కలు విపరీతంగా పెరిగిపోతే, కొన్నిచోట్ల ప్రత్తిచెట్లు పెరగకపోవటం విపరీతంగా పెరగలేదు.

పోలియార్ పద్ధతిన చల్లుటకు ఒక్కొక్క ఎకరానికి 10 కిలోల యూరియా వెంటనే పంజూరు చేస్తున్నట్లు కలెక్టరు హామీ యిచ్చారు.

కొన్ని ప్రాంతాలలో కలుపు విపరీతంగా పెరిగినందున దానిని తీయుటకు ఎకరాకు వెయ్యి రూపాయలు దాకా ఖర్చు కాగలదని కొందరు రైతులు ప్రత్తి పంటను విడిచివేసినట్లు చెప్పుతున్నారు. దాదాపు రెండు వేల ఎకరాల దాకా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

మొత్తం ప్రకాశం జిల్లాలో 94 వేల ఎకరాలలో ప్రత్తిపంట వేయగా, చీరాల తాలూకా పర్చూరు ప్రాంతంలోనే 48 వేల ఎకరాల దాకా ప్రత్తి వేశారు. ఈ సంవత్సరం ఒక క్వింటాల్ 300 రూపాయలకు మాత్రమే అమ్మబడుతున్నది. గత సంవత్సరం ఈ రోజులలో క్వింటాల్ ధర రు. 410 వున్నది. ధర తగ్గడం రైతులలో ఆందోళన కలుగచేస్తున్నది. ధర పెంచాలని, అమెరికా సూడానం నుండి ప్రత్తి దిగుమతులను ఆపివేయవలసిందిగా వతి డి లేదానికి రైతులు ఒక ప్రతినిధివర్గాన్ని ఢిల్లీ పంపేను న్నారు.

కేంద్ర వర్తకాల క్రింద బహుళార్థసాధక ప్రదర్శనాశాలా కూడా ప్రకాశం జిల్లాలో ప్రారంభించినట్లు శ్రీ కోటేశ్వర రావు తెలియజేశారు. ఈ పథకంక్రింద రైతులకు పురుగు నివారణ మందులు ఉచితంగా అందచేస్తారు.

వరుసగా రెండు సంవత్సరాల నుండి ప్రత్తిపంట దెబ్బతినటం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం ప్రత్తి రైతులకు తగిన సహాయం చేయవలసి వుంది.

విశాఖ జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

విశాఖ జిల్లాలో గిరిజన ప్రాంతాల పనులూ, వ్యవసాయం, అడ్డతోట మధ్య గిరిజనుల ప్రత్యేక సమస్యలూ ప్రభుత్వం గుర్తించి వీటి పరిష్కారానికి పథకాలు రూపొందించే కార్యక్రమం ఇటీవల మొదలైనట్లు తెలుస్తున్నది. ఈ అభివృద్ధిలో సంబంధించి గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంలతోనూ విశాఖపట్నంలోని గిరిజన ప్రాంతాలు విస్తృతంగా పర్యటించి, పరిస్థితులను అవగాహన చేసుకున్నారు. విశాఖపట్నం జిల్లాలో 25 పంచాయితీ సమితులు ఉన్నాయి. ఇందులో 8 పంచాయితీ సమితులు గిరిజన ప్రాంతాలకు చెందినవి. ఈ 8 గిరిజన పంచాయితీ సమితులు చింతపల్లి, పాడేరు తాలూకాలలో విస్తరించి ఉన్నాయి.

విశాఖపట్నంలో వున్న 8 గిరిజన పంచాయితీ సమితులూ ఒక రెవిన్యూ డివిజను క్రింద కిందికి తీసుకురావటం ఏలన పరిపాలనా సౌలభ్యం చేకూరుతుందనే ఆలోచన ఇటీవల కలిగింది. ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి విశాఖపట్నంలో "ఆంధ్రపత్రిక" విలేఖరితో ఇష్టాగోష్ఠి జరుపుతూ అన్నారు. ఈ జిల్లాలో మూడు రెవిన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇవి విశాఖపట్నం, పరవాడ పట్నం, విజయనగరం డివిజన్లు. ఇప్పుడు

ఆంధ్రపత్రిక విలేఖరి

కొత్తగా పాడేరు కేంద్రంగా ఒక రెవిన్యూ డివిజన్‌ని రూపొందించి దాని క్రిందికి 8 పంచాయితీలలో ఉన్న గిరిజన ప్రాంతాన్ని చేర్చే అభిప్రాయం వుందని శ్రీ శ్రీరామమూర్తి తెలియజేశారు. ఈ గిరిజన డివిజనుకి ఒక ఇ. జి. ఎస్. అధికారిని ప్రాజెక్టు ఆఫీసరుగా నియమించే అభిప్రాయం కూడా ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

గిరిజన ప్రాంతాలలో సమగ్రంగా పన్నిర్కరించవలసిన సమస్య "పోడు వ్యవసాయం". సాంప్రదాయపద్ధతులో గిరిజనులకు ఈ పోడు వ్యవసాయం అలవాటయింది. ఒక్కొక్క ప్రాంతంలో అటవీ సంపదను తగులబెట్టి అక్కడ వ్యవసాయం చేయడం వలన అనేక అనర్థాలు వస్తున్నాయి. వంశపారంపర్యంగా వస్తున్న ఈ అలవాటు నుంచి గిరిజనులను మరల్చాలంటే సాగుకి వీలయిన భూములు వారికి ఇవ్వవలసి వుంది. ఈ ప్రాంతంలోని కాఫీ తోటలలో పనిచేసే గిరిజనులకి ఉపాధి కల్పించడానికి అవకాశం వుంటుంది. ఈ ప్రాంతాలు పర్యటించిన అటవీశాఖ మంత్రి శ్రీ అన్సారీ అన్నారు. ఈ ప్రాంతాలలో 4000 ఎకరాల భూమి పట్టాలను గిరిజనులకు ఇచ్చే పథకం ఒకటి వుందని కూడా ఆయన తెలియజేశారు. ఈ పథకం వచ్చే మూడు నెలల్లోనూ అమలు చేస్తామని కూడా ఆయన తెలియజేశారు.

పాట్నా అసెంబ్లీ నుంచి విలేఖరుల నిష్క్రమణ

పాట్నా, డిసెంబరు 7 : పాట్నా పత్రికల గురించి, పత్రికా రచయితల గురించి ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ శాసన సభలో చేసిన "అవమానకరమయిన, లేదా పక్షపాత వ్యాఖ్యలకు నిరసనగా పత్రికా విలేఖరులు బిహార్ శాసనసభ, శాసన మండలి గ్యాలరీల నుంచి నిష్క్రమించారు.

నిన్న ఉదయం శాసనసభ సమావేశమయినప్పుడు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ భోలా ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ భూమి సంఘర్షణ సమితి సభ్యులు చేస్తున్న తన నివాసం ఎదుట ధరణా జరిపినట్లు, పాట్నాలోవున్న పత్రికలలో పడినవార్త నిరాధారమయినదని అన్నారు.

ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని యిలాంటి తప్పుడు వార్తలు దాదాపు ప్రతి రోజూ పత్రికలలో పడుతూనే వుంటాయని తప్పుడు వార్తలను, కల్పిత వార్తలను యిచ్చే విలేఖరులపై చర్య తీసుకోవలసిన బాధ్యత సంపాదకులపై వున్నదని అన్నారు.

పత్రికా విలేఖరులు తమ వైఖరిని మార్చుకోనట్లయితే ప్రభుత్వం వారిపీద చర్య తీసుకోవలసివస్తుందని ఆయన హెచ్చరించారు.

—:o:—

బ్రిటిష్ యువరాజు ఫిబ్రవరిలో ఢిల్లీ రాక

లండన్, డిసెంబర్ 7 : బ్రిటిష్ యువరాజు ఛార్లెస్ వచ్చే ఫిబ్రవరిలో భారత్ సందర్శిస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆయన భారత్ వెడుతున్నారు బ్రిటిష్ రాకుమారుడు ఛార్లెస్ ఢిల్లీలో రెండు రోజులపాటు ఉండి నేపాల్‌రాజ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనడానికి భుట్మాండూ వెడతారు.

నక్షత్రఫలం

8-12-1974 ఆదివారం

శక సం. 1896 మార్గశిరమాసం 17

★ మేషం:— మీ కార్యక్రమాలకు అనుకూలంగా వార్తలు వస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

★ వృషభం:— ముందుగా లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధి సాధిస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి.

★ మిథునం:— సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు.

★ కర్కాటకం:— మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

★ సింహం: సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా వుంటాయి.

★ కన్య:— శుభకార్యాల విషయంలో అనుకూలత లభించగలదు. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

★ తులం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.

★ వృశ్చికం:— సంతానానికి సౌఖ్య ఎంతో షాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి.

★ ధనుస్సు:— మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

★ మకరం:— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విలాస వస్తువులు కొంటారు.

★ కుంభం:— అనవసరమైన శ్రమ కల్గుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు.

★ మీనం:— ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు.

మహేష్

సినిమా విశేషం

బహు భాషా నటి

తమిళ నటి మనోరమ పేరు తెలియని వారుండరు సాధారణంగా. హాస్య పాత్రలకు పెట్టిందిపేరు. తమిళ చిత్రాల్లో ఆవిడ వుంటే చాలు ప్రజలకు మహదానందం. అవిడను తమిళ నటి అనడంకన్నా బహుభాషా నటి అనడం ఉచితం. మళయాళంలో నటించి కేరళవాసుల ప్రశంస అందుకుంది. తెలుగు "ప్రేమలు—పెళ్ళిళ్లు" చిత్రంలో అల్లు రామలింగయ్యకు జతగా నటించి ఆంధ్రుల మెప్పు పొందింది.

ఇంతటితో ఆగిందా! లేదు. హిందీ రంగం ప్రవేశించింది. ప్రఖ్యాత హిందీ నటుడు మెహమూద్ దర్శకత్వంలో, అతని సరసనే ప్రధానంగా "కున్‌వారా బాబు" అనే చిత్రంలో నటించింది. ప్రధానాంశంలోనే ఎంతో అనుభవమున్న తార మాట్లాడే దోరణిలో అరువుకు పోక, సొంత కంఠంతోనే కమ్మగాపలికింది హిందీ డైలాగులు.

తొలిసారిగా హిందీ చిత్రంలో నటించిన సందర్భాన్ని పురస్కరించుకుని పాత్రకేయులకు కమ్మటి విందు నిచ్చి, వారి ప్రోత్సాహాన్ని, సద్విమర్శను కోరుతూ, తన నాదరిస్తున్న బహు భాషా జనులకు కృతజ్ఞతలు తెల్పింది. శుభిడ ప్రస్తుతం నహాతా ఫిలింస్ వారి "సూర్యకాంతి" (తెలుగు) చిత్రంలో వో చిత్రమైన పాత్రను పోషిస్తోంది.

సంక్షిప్త వార్తలు

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట నుండి సికిందరాబాద్ డైరెక్టు బస్సు లైనును ఇక్కడ స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీమతి వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు అధ్యక్షతవహిస్తూ శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు ఇక్కడ నుండి సికిందరాబాద్‌కు డైరెక్టు డయలింగును కూడా సాధించుకుందామని చెబుతూ టెలిఫోన్ సిబ్బందిలో సేవాభావం అవసరమన్నారు.

శ్రీయుతులు ఆర్. ఎస్. ఎస్. మూర్తి, బండి తిరుపతయ్య, వినియోగదారుల తరపున శ్రీ పి. వెంకటేశ్వరరావు మాట్లాడారు. శ్రీ పి. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు. అంతకుముందు సభికులకు శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు తేనీటి విందు చేశారు.

ఏలూరు

ప్రముఖ కవి శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ)కి స్థానిక తెనుగు దర్బారు ఆధ్వర్యాన ఇచ్చట వై. ఎం. హెచ్. ఎ. హాలులో ఘనసన్మానం జరిగింది. జిల్లా పంచాయితీ ఆఫీసరు శ్రీ కె. బి. శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ భాగవతుల సత్యనారాయణ సన్మానితుని ప్రతిభా విశేషాలను వివరిస్తూ ప్రసంగించారు. కరుణశ్రీ ఉచితరీతిన కృతజ్ఞత తెలిపారు. సంధాత శ్రీ కురెళ్ల లక్ష్మణరావు వందనసమర్పణ చేశారు. అనంతరం 'కీచక వధ' నాటకం రసవత్తరంగా ప్రదర్శించబడింది.

తెనాలి

తెనాలిభూమిదినభాష్యాంకులో శ్రీ వెలువోలు సీతారామయ్య అధ్యక్షతన సభజరిగింది. శ్రీ బి. రత్నసభాపతికి సన్మానం చేశారు. శ్రీ వెలివోలు సీతారామయ్య చిత్రపటాన్ని శ్రీ రత్నసభాపతి, శ్రీ మోచర్ల దత్తాత్రేయులు చిత్రపటాన్ని శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ఎం. పి. ఆవిష్కరించారు.

బలహీనవర్గాలకు ఎక్కువ ఋణాలు ఇవ్వాలని బ్యాంకు వర్కర్స్—ఇన్—చార్జి శ్రీ రత్నసభాపతి అన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

వారఫలాలు

8-12-74 ఆదివారం మొ॥ 14-12-74 శనివారంవరకు

★ మేషం:(అశ్వి,భర,కృ1 పా.)
ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. వారం ఆఖరులో అనవసరమైన వ్యయం జరుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు

★ వృషభం: (కృ 2, 3, 4 పా. రోహి, మృగ 1, 2, పా.)
అనవసరమైన సంచేహాలు కలుగుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

★ మిథునం: (మృగ3. 4,పా. ఆర్ద్ర, పున 1, 2, 3 పా.)
వృత్తిలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది నిద్యానైజ్ఞానిక రంగాల్లో మీకు పి రాణిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాటివారితో మాటపట్టింపులు తగవు.

★ కర్కాటకం: (పున,4పా,పుష్య,ఆశ్లే.)
అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారితో గౌరవం లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. వారం ఆఖరులో సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

★ సింహం: (మఖ,పుబ్బ,ఉత్తర 1పా.)
వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. సాహసముతో, కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగుంటాయి.

★ కన్య:(ఉత్తర2,3,4పా.హస్త,చి.1,2పా.)
ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. నూతన విషయాలను తెల్పుకొంటారు. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అనుకూలమైన సమాచారం అందగలదు.

★ తులం:(చి3,4పా,స్వాతి,విశా1,2,3,పా.)
ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కల్పుకొంటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ వృశ్చికం: (విశాఖ 4పా, అనూ, జ్యే)
మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

★ ధనుస్సు: (మూల,పూషా, ఉషా, 1పా.)
వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు.

★ మకరం:(ఉషా 2,3,4,శ్రవ,ధని1,2 పా.)
వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి.

★ కుంభం: (ధని 3, 4, పా. శత, పూభా 1,2,3, పా.)
మీ కార్యక్రమాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

★ మీనం: (పూభా 4పా, ఉభా. రేవతి)
లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు. వారం ఆఖరులో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో మీ ఆలోచనలు ఫలించగలవు.

—మహేష్

గ్రంథసమీక్ష

విశదీకరించారు. నిర్దాణమైన జాతిని మేల్కొల్పడానికి సాహిత్యమవసరమని, అది జాతికి హితమైన దాన్ని బోధించాలని రచయిత ఈ నవలలో ధ్వని ప్రాయంగా చెప్పారు. 'శంఖం' సాహిత్యానుసిగులాబివువ్వు సాహిత్య పరమప్రయోజనానికి ప్రతీకలు. శంఖాన్ని పూదంగానే ఒక్కసారిగా 'సూలు పోయిన నగరం' యొక్క ప్రజలు చిరకాల నిద్రనుంచి మేల్కొంటారు. ఆ నగరాన్ని పాలిస్తున్న రాక్షసులు మరణిస్తారు. రాక్షసులు శ్రామిక వర్గాన్ని దోపిడీచేస్తున్న పెట్టుబడి దారులకు ప్రతినిధులు. ఈరెండు నవలికలు సాహిత్య ప్రయోజన దృష్ట్యా ఉత్తమమైనవి.

2. మాయ జలతారు, నవలా రచయిత శ్రీ దాశరథి రంగాచార్య ఆంధ్ర పాఠకులకూ సుపరిచితులు. ఈ నవలలో తెలంగాణా ప్రజల జీవితచిత్రణ ప్రధానాంశం. పల్లెల నుంచి హైదరాబాద్ మహానగరానికి జీవించడానికని వచ్చిన గ్రామీణుల జీవిత గాథ ఈ నవలకు ఇతి వృత్తమైంది.

పిచ్చయ్య, పోచయ్య, బాలయ్య తదితరులు గ్రామాలోన్నుంచి బ్రతకడానికి పట్టణానికి వచ్చిన వాళ్ళు. వీళ్ళ జీవితంతో పాటు వీళ్ళను దగాచేసే వీళ్ళ శ్రమ శక్తితో రోజురోజుకీ పెద్దవాళ్ళవుతున్న రాజారావు, సూరి, ఉస్మాన్ లాంటి వాళ్ళ జీవితాలు ఈ నవలలో సూక్ష్మాంశ పరిశీలనలో వివరింపబడ్డాయి. రాజారావు కంట్రాక్టరు. సూరి, రాజారావుకు తన స్వార్థం కోసం తప్పుదారి పట్టిస్తాడు. ఉస్మాన్ గాంధిటోపీలో వేశ్యా గృహాలను స్థాపించి, గుండాలను పోషించి, అధికార్లను, రాజకీయ నాయకులను తనవల్లో వేసుకుని, ధనాన్ని సంపాయిస్తూ విదేశ గూఢచారిగా కూడా పనిచేస్తాడు. డెయిజి, సరళ లాంటి వాళ్ళు ఈ ధనస్వామ్యవ్యవస్థలో జీవిక కోసం శరీరాన్ని అమ్ముకున్న వాళ్ళు. నవల ముగింపులో దుర్మార్గులు శిక్షనుపభవించడం కనిపిస్తుంది.

ఈ ముగింపు దృష్ట్యా రచయిత భవిష్య దాశావాది. ఇంజనీరు జగన్మోహనరావు లాంటి స్వార్థపరులైన అధికారులకు ఈ దేశంలో స్థానం లేదంటే—స్వాతంత్ర్యానంతరం ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఈ దేశం ఎంత అదోగతిలోకి దిగజారిందో తెలుస్తుంది. ఈ అదోగతి లోంచి దేశాన్ని కాపాడటానికి రచయితలైన వారు ఆశావాదంతో రచనలు చేయడమేనా? లేక అంతకంటే ఉత్తమమైన మార్గం ఏదైనా ఉందా? ఆలోచించవలసిన ప్రశ్న.

3. కబుర్ల రాణి అనే ఈ పుస్తకం ఇంగ్లీషు బోధనా విధానానికి సంబంధించినది. ఈ పుస్తకం చిన్న క్లాసులలో పిల్లలకు ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులు చదవవచ్చు.

—టి. ఎల్. కాంతారావు

జాగృతి దీపావళి సంచిక

దీపావళి సంచికలకు ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న జాగృతి (వారపత్రిక) ఆనంద సంవత్సర దీపావళి సంచిక మా కార్యాలయానికి చేరింది. అణుధర్మ ప్రవక్త కణాదమహర్షి చిత్రపటం బహువర్ణ ముఖచిత్రంగా 124 పేజీలతో వెలువడిన ఈ సంచికలో అణు ఆర్థిక, శాస్త్ర, రాజకీయ, కళా సాహిత్య విషయాలపై విశిష్టమైన వ్యాసాలు, బొమ్మలు ఉన్నాయి. కణాదమహర్షి అణువిజ్ఞానంపై శ్రీ ఎస్. బి. రఘునాథాచార్య వ్యాసం, ధరల పెరుగుదలపై శ్రీ ఎం. ఆర్. వయ వ్యాసం, అడల్ట్ చిత్రాల పిల్ల అసర్థాలపై శ్రీ చొమ్మ కంటిసుబ్బారావువ్యాసం, విద్యారంగంలోకాలుష్య నివారణపై డా. బి. లక్ష్మయ్యపెట్టివ్యాసం, యింకా గేయాలు, రాజకీయ సమస్యలపై రచనలు ఇందులో ఉన్నాయి. ప్రతి ఇంట, గ్రంథాలయంలో ఉండదగు ఈ సంచిక వెల రు. 3—00, ప్రాప్తిస్థానం : జాగృతి ప్రకాశ్ ప్రెస్సు, రామమందిరం వీధి, విజయవాడ—2.

—గోపాలరావు

సంబూరుకు విమానాశ్రయం బదిలీ

అయ్యా! హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతులలో మాత్రమే విమానాశ్రయాలు ఉన్నాయి.

విజయవాడకి సర్వీసులు లేవు. గన్నవరం విమానాశ్రయాన్ని సంబూరుకి మారిస్తే ప్రయాణీకుల సంఖ్య పెరిగి విజయవాడ, గుంటూరు వాళ్ళకి సౌకర్యంగా ఉంటుంది.

సంబూరులో పాతవిమానాశ్రయం ఒకటి ఉన్నట్లు వినికిడి.

గంటి రామలింగం, 52—ఎన్ రాపేట హైరోడ్డు, మదనపల్లి—4.

టైపురైటింగ్ పరీక్షలు

అయ్యా! నవంబరు 27 నాటి మీ దినపత్రికలో టైపురైటింగు పరీక్షలు పోస్ట్‌పోన్ చేయమని కోరుట గమనార్హం. ఎందువలనగా ఇంటర్ విద్యార్థులకు గాని లేక డిగ్రీ విద్యార్థులకు గాని ఉదయం లేక సాయంత్రం ఒక పూటనే పరీక్ష ఉండదు. కాపున అయా విద్యార్థులకు అనుకూలముగా అయా ఇన్‌స్టిట్యూట్స్ ప్రిన్సిపాల్స్ బ్యాచిని అడ్జస్ట్ చేయగలరు. ఇలువరే పోస్ట్‌పోన్‌చేయుచూ పోయిన పిదప సంవత్సరమునకు జరుగవలసిన 2 పరీక్షలు ఒకుగక పోవుటయే గాక ఇదం ధర్మార్థ సహితం
శ్లక్ష్ణం ఏవన మబ్రవీత్ 7
గురువుసందర్శీ దశరథుడు యథా క్రమంగా యథావిధిగా పూజించి ధర్మార్థ సహితంగా ఇంపుగా ఒకమాట అన్నాడు.
మమ లాలప్య మానస్య
సుతార్థం నాస్తి వై సుఖం
తదర్థం హారుమేధోర
యుక్త్యామీతి పతిర్మమ 8
దుఃఖాయ్యతారా! వయస్సు చెల్లిపోతూంది. పిల్లలో ఇల్లు కలకలలాడలేదు. ఎంత ఐశ్వర్యం ఉన్నా ఏమి సుఖం. వంశవర్ధనుడైన కొడుకు కలగలేదు. అశ్వమేధయాగం చేస్తే అప్రతిష్ఠ అవుతుందని చేయలేదన్నాను.
తదహం యుష్టుమిచ్ఛామి
కాస్త్రద్ధ్వేన కర్మణా
కథం ప్రాప్స్యా మ్యహం కామం
బుద్ధి రత్ర వినిశ్చితా 9
యథాశాస్త్రంగా ఆ యజ్ఞం చెయ్యాలని నా కోరిక. పిరిన్నీ తెలిసిన పెద్దలు, నా బొరక నెరవేరే ఉపాయం ఆలోచించమని ప్రార్థిస్తున్నాను.

[సశేషం]

వెండి, బంగారం ధరలు

డిసెంబరు 7:

బొంబాయి మార్కెట్		
వెండి రెడి	రు.	1065—00
బంగారం	రు.	514—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడి	రు.	1045—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1050—00
„ 10 గ్రా.	రు.	10—65

వచ్చుకాలిన లేడీ డాక్టరు మృతి

కర్నూలు, డిసెంబరు 7 : కర్నూలు మెడికల్ కాలేజి ట్యూటరుగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీకళ, వీరు నివసించుకుని వచ్చుకాలిన సందర్భంగా ఆస్పత్రిలో చేర్చారు కాని అప్పటికే చనిపోయింది. ఆవిడకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. (స్వ.వి.)

మాడూరి సమస్య

వాలువాయి కొరత

(10రూ.లు బహుమతిపొందినలేఖ)

మా పూరి జనాభా ఎరువేలు. ఎప్పుడు మహజరులు పెట్టినా కరెంటు ఇంపాలాలేదు.

డి. కృష్ణమూర్తి శాస్త్రి, పాలువాయి పోస్టు, పలనాడు తాలూకా, గుం. జి.

ఇరిపాక సమస్య

ఏలేరునది దగ్గిరేదన్నా మా పూరి పంట భూములకి ఉపయోగపడటం లేదు.

జ్యోతుల అమరాధ, శ్రీ జె. కృష్ణకుమార్తె, ఇరిపాక, పెద్దాపురంతాలూకా, తూ. గో. జి.

రెడ్డి పోలవరం రోడ్డు

మా పూరి పెయిన్ రోడ్డు చాలా చెడిపోయింది. అన్నీ గుంటలు. వానాకాలంలో ఇది చిన్న జలాశయాల పరే ఉంటాయి.

కె. సత్యన

WYTEX
WHITE OINTMENT
గజ్జి, చెమట, మర్చలు, బొబ్బలు, దైటా, పుండ్లు, కాన్పు-చేటలు దగిలిన ఎర్రిమా మొదలైన వాని కొరకు.

WYKEM LABORATORIES
NAND DEEP INDUSTRIAL ESTATE
ANDHERI-KURLA ROAD BOMBAY 400 059

సూర్యాస్ యోగరత్న బిళ్లలు

మచ్చలు మేహపొడలకు దివ్యౌషధము

శ్రీసూర్య ఆయుర్వేద నిలయం.
పిఠాపురం. 533450.

మా బ్రాంచీలలోను. ఏజన్సీలలోను లభించును.

మద్రాసు బ్రాంచి: 1. నగర్, 28, ఉస్మాన్ రోడ్, పానగల్ పార్కువద్ద,

అ మ్మ కము

1973 మార్చి గ్రాండ్ డిసెంబర్ లాటరీ అగ్నిప్రమాదములో కాలిపోయినది. స్క్రాచ్ పూపములో అమ్మకములు పుట్టుచు. కొనదలచినవారు ఈ క్రింది అడ్రసును సంప్రదింపవలయును.

The United India Fire & General Insurance Co. Ltd., Unit: All India. Salipeta, Jawahar Street Kakinada. Phone: 3994.

49 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్
5—12—74 న జరిగిన డ్రా లో ఫలితములు 5 బహుమతులు టిక్కెట్టు రు.500. A 135351 B. 129296 C. 221764 D. 220412 E. 110288
ఇతరసీరీస్‌లోని యిదే నెంబర్లకు కన్సొలేషన్ బహుమతులు టిక్కెట్టు రు.50.
డైరెక్టర్, స్టాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అనుత్పత్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, సర్వ వ్యాధులు పోస్టుద్వారా మాడాపైద్యంచేయబడును. వరిబీజం(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్‌లేకుండా. రంపి.
డా: దేవర,పోస్:551,మార్కాపురంపేట,నెలారి బ్రాంచి:9—డి. కొత్తవీధి,మద్రాస్—17.

కావలెను

ప్రఖ్యాతి చెందిన ఆర్గో కెమికల్స్ మరియు పశుపోషణాహారముల అమ్మకమునకు ఆంధ్రప్రదేశ్‌లంతటా జిల్లాలు/కమీషన్‌పద్ధతిపై జిల్లావారీగా రిప్రజెంటేటివ్‌లు కావలెను.

అర్హతలు: మెట్రిక్యులేషన్/ఇంటర్మీడియట్/గ్రాడ్యుయేట్, ఇంగ్లీషు, తెలుగులో ధారాళంగా మాట్లాడకలిగి యుండవలెను. అనుభవము: సేల్సుపర్సనుగా 2నుండి 3 సంవత్సరముల అనుభవము. వేతనము: నెలకు రు. 500 వరకు.

అభ్యర్థులు పూర్తి వివరములతో బాక్సు నెం. 4281, C/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3కు వ్రాయవలెను.

డా॥ పి. వి. కె. రావ్, B.A. (సెక్స్ స్పెషలిస్ట్)
వైద్య విద్యాస్ — వైద్యాచార్య

హస్తప్రయోగం, అంగము చిన్నదగుట, నరముల బలహీనత, నపుంసకత్వము, శుక్లనష్టము, శీఘ్రస్కలనము, మధు వ్యాధులకు, మూత్ర వ్యాధులకు శస్త్రచికిత్సలు చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్ బ్రాడిపేట్ బంగారు రోడ్, తెనాలి, పిన్: 700

వేళలు: ప్రతి రోజు ఉ. 8 గం.నుండి రాత్రి 9గం.లవరకు

తే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

మేల్ మాయిల్ మందు

నల్లరంగు, తెల్లరంగు, పాదలు, దద్దులు, గజ్జి, పరియు వెడ్డపీర వ్యాపించినందున ఏర్పడు నిప్పులు పుట్టించు రణములు మొదలగు

చిర కాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ తె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారు
5/22, మేల్‌మాయిల్. [illegible]

పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ బహుమతులు

2వ డ్రా 1975 జనవరి ఆఖరులో

బహుమతుల విలువ: రు. లు 20,50,000

బహుమతుల సంఖ్య: 11,116

1974 ఏప్రియల్‌నుండి సెప్టెంబరుదాకా పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకుఖాతాలో మీకు రు. లు 200/- బ్యాలెన్స్ ఉన్నట్లయితే, ఈ డ్రాలో పాల్గొనేందుకు మీరు అర్హులు.

పోస్టాఫీసులో మీ సేవింగ్స్‌బ్యాంకు బాతాకు కోడ్‌నంబరు ప్రదర్శనలో ఉంది. డ్రాలో ఈ కోడ్ నంబరు వాడుతారు.

అందువలన జాబితాలో మీనంబరు లేకపోతే డిసెంబరు 31లోగా ఆ విషయాన్ని పోస్టు మాస్టరు దృష్టికి తీసుకురావలసి ఉంటుంది.

నేషనల్ సేవింగ్స్ కమీషనర్
పోస్ట్ బాక్స్ నం. 96, నాగపూర్

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

davp 74/353

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

పంచాయితీరాజ్ సిబ్బందికి ప్రత్యేక సర్వీసు: మంత్రి లక్ష్మణదాసు సూచన

బరంపురం, డిసెంబరు 7: పంచాయితీరాజ్ వ్యవస్థలో పని చేస్తున్న ఉద్యోగులు పంచాయితీరాజ్ సర్వీసు ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాసు చిన్నిక్కడ చెప్పారు.

పంచాయితీరాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి పంచాయితీరాజ్ పెట్టుబడి సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనకూడా కలదని పంచాయితీరాజ్ అధికారులు నాలుగవ ప్రాంతీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, ఆయన చెప్పారు.

ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థను గ్రామంవంతయి పునాదివంటిదని దానిని పటిష్టం చేయాలని ఆయన అన్నారు.

వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కాపు రామయ్య మాట్లాడుతూ ప్రజల ప్రత్యేకించి గ్రామీణుల కనీసవసరాల తీర్చడానికి కాలపరిమితి గల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం అవసరమని యీ సందర్భంలో పంచాయితీరాజ్ సంస్థల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తి ప్రధాన కర్తవ్యమని, ఆహారోత్పత్తికి ప్రాధాన్యం యివ్వాలని కూడా అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచడానికి వ్యవసాయం ప్రాతిపదికగా పనిచేసే పరిశ్రమలను చేబట్టడం కూడా అవసరమన్నారు.

పశుగణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ వెంకట్రామిరెడ్డి ప్రసంగిస్తూ అభివృద్ధి కార్యక్రమాల రూపొందించి అమలుపరచడానికి పంచాయితీలకు అధికారం యివ్వాలన్నారు.

గ్రామీణ స్థాయిలో స్వయం సమృద్ధి సాధించు పంచాయితీల లక్ష్యంగా వుండాలని దేవాదాయ మంత్రి శ్రీ కె. వి. కేశవులు అన్నారు.

—:o:—

కుటుంబనియంత్రణను చట్టం: హర్యానా సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 7: కుటుంబ నియంత్రణను అమలు చేయడానికి ఒక చట్టం చేయాలని హర్యానా నిన్న సూచించింది.

జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పొంతనరకు అతిక్రమించే ఇలాంటి చర్యలు సైతం అవసరమని హర్యానా ప్రభుత్వం జాతీయ జనాభా మహోపాధికు సమర్పించినఒక ప్రతిపాదన సూచించింది.

హర్యానా సూచించిన శాసనాన్ని అనుసరించి, ఏ దంపతులకు ఇద్దరు పిల్లలకు మించి వుండరాదు. మూడవ బిడ్డను కనడం నేరం అవుతుంది. ఆ నేరానికి దైవ్య రూపాయల జరిమానా గాని, ఆరు నెలలు జైలు శిక్షగాని విధించాలి.

హర్యానా సూచించిన శాసనంలోని ఇతర వివరాలు (1) మొదటి బిడ్డను రెండవ బిడ్డకు వయస్సులో లేదా కనీసం అయిదు సంవత్సరాలు వుండాలి. అయిదు సంవత్సరాలలోగా గర్భధారణం జరిగితే, దానిని విచ్ఛిన్నం చేయాలి. (2) దంపతులకు యిద్దరు పిల్లలు వుండి, భార్య వయస్సు 30 సంవత్సరాలలోపు ఉన్నట్లయితే, ఆ దంపతులు కట్టుదిట్టమైన గర్భ నిరోధక సాధనాలను వాడారు. అయినప్పటికీ గర్భధారణం ఒకవేళ, దానిని విచ్ఛిన్నం చేయాలి (3) భార్యకు 30 సంవత్సరాల వయస్సు వచ్చి, అప్పటికి ఒక్క బిడ్డ వయస్సు అయిదు సంవత్సరాలైతే, దంపతులలో ఎవరో ఒకరు కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స చేయించుకోవాలి. శస్త్రచికిత్స చేయించుకోకుండా మూడవ బిడ్డను కంటే, దానిని నేరంగా పరిగణించాలి.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సకు, గర్భవిచ్ఛిత్తికి వైద్య సదుపాయాలను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుంది.

బారువాసభలో రాళ్ళు, చెప్పులవర్షం

బరోడా, డిసెంబరు 7: ఎరుపుప్రకాశ్ నారాయణ్‌కు లుకిమాలంగాను మాట్లాడ వ్యతిరేకంగాను నినాదాలు చేస్తున్న ఒక వేదికపైకి రాళ్ళు, చెప్పులు విసిరినందు ఎర్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి.పి. బారువా ప్రసంగించవలసిన బహిరంగసభను నిన్నటికి రద్దు చేశారు.

శ్రీ బారువా, కాంగ్రెస్ (ఎస్) కార్యకర్తలు (ఇందిరా కాంగ్రెస్) సమావేశంగానే కొంతసేపు నిలుచుని వెడిన వైపుకు తోసుకువెళ్ళారు. నినాదాలు చేశారు. గలభా ప్రారంభమయింది. రాళ్ళు, చెప్పులు వేదికపైకి విసిరారు. ప్రశాంతంగా వ్యవహరించవలసిందిగా స్థానిక కాంగ్రెసు నాయకులు విజ్ఞప్తి చేశారు. అయితే ఎవరు పట్టించుకోలేదు. అరగంటసేపు గందరగోళం సాగింది. ఈలోగా పోలీసులు అదుపులో పుంచడానికి వచ్చారు. సభ రద్దు అయినట్లు ప్రకటన జరిగింది. ప్రజలు వెళ్ళిపోయారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి సంపన్న దేశాల తోడ్పాటు: షిండే

న్యూఢిల్లీ, డిసెంబరు 7: పర్షియా దేశాలు పాలఉత్పత్తిలో అభివృద్ధి సాధించడానికి తోడ్పడాలని, ప్రపంచంలో ప్రొటీన్ కరవునివారణకు కృషి ముమ్మరంగా సాగాలని భారత్ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే కోరారు. అంతర్జాతీయ పాడి పరిశ్రమ మహాసభలలో ఆయన ప్రసంగించారు. నిన్నటితో సమావేశాలు ముగిశాయి.

వ్యవసాయోత్పత్తిలో పర్షియా దేశాలు అభివృద్ధిని సాధించాయని శ్రీ షిండే తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

పాల ఉత్పత్తి పెంపుచేయనిదే ఆకలి, పౌష్టికాహారలోపంలో తొలగించలేమన్నారు.

అంతర్జాతీయ పాడి పరిశ్రమ సమాఖ్య పరుల ఉత్పత్తి వ్యాధినకు తన జాలీయసంఘాల ద్వారా కృషి సాగించాలని ఆయన కోరారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి సూచనారూపకంగా ఒక పథకాన్ని తయారు చేయాలన్నారు.

ప్రపంచ క్షీరమండలిని ఏర్పాటు చేయాలని భారత పార్లమెంటు సభ్యులు చేసిన సూచనను ఆయన సమావేశంలో తెలియజేశారు. ప్రపంచ క్షీర నిధిని ఏర్పాటు చేయాలని క్లిష్ట పరిస్థితులలో తట్టుకోడానికి అది సహాయపడుతుందని అన్నారు.

సమితి ప్రపంచ ఆహార సదస్సు వారు ప్రపంచ ఆహార ఎంపికలో పశువులలో ఎరిశలను పాలఉత్పత్తులను చేర్చవలసిందుకు విచారణ వెలిబుచ్చుతూ సమావేశం వారు తీర్మానించారు. శిశువులకు పాలు సంపూర్ణ ఆహారమని, పాడి పరిశ్రమ అభివృద్ధికి తగిన సత్ఫలితాలు ఉన్నాయని పేర్కొన్నారు.

నిర్భాగ్య దేశాలలోను, ఇతర దేశాలలోను దారిద్ర్య నివారణకు, పౌష్టికాహార లోపాన్ని అరికట్టడానికి పాడి పరిశ్రమను ఒక సాధనగా ఉపయోగించవచ్చునన్నారు.

—:o:—

సిమ్లాలో స్కూలు భవనం దగ్ధం

సిమ్లా, డిసెంబర్ 7: ఇక్కడ సెంట్రల్ స్కూలుకు చెందిన మూడు అంతస్తుల భవనం ఒకటి మొన్నసాయంత్రం అగ్ని ప్రమాదం పాలైంది.

అగ్నిమాపకదళం వారు మూడు గంటలు తంటాలుపడితేగాని మంటలు అదుపులోకి రాలేదు. అయితే పాఠశాలకు చెందిన ఇతర భవనాలకు మంటలు వ్యాపించకుండా వారు నిరోధించగలిగారు.

ప్రత్తి నుండి అధిక దిగుబడి పొందుటకు
జోలోన్ 35% ఇ.సి.
క్రిమిసంహారిణి ఉపయోగించండి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ వారిచే గుర్తింపబడినది.
ఉత్పత్తిదారులు:
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర)
పి. బి. నెం. 546, గాంధీనగర్
విజయవాడ-520001
పి. బి. నెం. 243, హైదరాబాద్-5000
నూనెవల్లి, నంద్యాల.
MICO
REGD.

సిమ్మెంట్ ఫ్యాక్టరీల పెట్టుబడి పరిశీలకసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 7: సిమ్మెంట్ ఫ్యాక్టరీలు, పరికరాలకు అవసరమయ్యే పెట్టుబడులను గురించి పరిశీలించటానికి భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎం. సాంధి అధ్యక్షతను ఒక సంఘాన్ని ఏర్పాటుచేసినట్లు సిమ్మెంటు పరిశ్రమల పరిశీలక బృందం సమావేశంలో, పరిశ్రమలు, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ టి. ఎ. పయ్ నిన్న వెల్లడించారు.

పరిశ్రమలలో ఎచ్చే దుబారాను వినియోగించి, అనుమతి ఇచ్చిన మేరకు దాటి సిమ్మెంట్ ఉత్పత్తిని చేసినప్పటికీ, దానిని ప్రభుత్వం గుర్తించగలదని కూడా శ్రీ పయ్ ప్రకటించారు.

సిమెంటు సమీకరణను గురించి శ్రీ పయ్ మాట్లాడుతూ, ఆర్థిక సహాయ సంస్థలపై లాభపడవడంతోపాటు, సిమ్మెంట్, ఇతర పరిశ్రమలను నెలకొల్పే ప్రాంతాలలోని స్థానిక వనరులను కూడా పూర్తిగా వినియోగించుకొనవలసి ఉన్నదని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలోని వారిని జాలీయ కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడానికి ఇది తోడ్పడగలదన్నారు. ఇలాంటి అవకాశాలుంటే, ప్రభుత్వం తన విధానాన్ని కొంత సడలించి అయినా సహాయ పడగలదన్నారు.

—:o:—

నక్కా సూర్యనారాయణ మూర్తి సన్మాన సంఘం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 7: రామదాసు మోటారుట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు అయిన శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తికి ఈ నెల 9వ తేదీ సూర్యనారాయణ మందిరంలో ఘనంగా సన్మానం చేసే నిమిత్తం రెజిస్టర్డ్ కమ్యూనిటీ హాలీ చైర్మన్ తోట రామస్వామి అధ్యక్షులుగా రాష్ట్ర ప్రయోజకుల సంఘ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ కార్యదర్శి (ప్రముఖ గాయకుడు కమలాదేవి సంయుక్త కార్యదర్శిగా ఒక సన్మాన సంఘం ఏర్పాటయింది. ఈ సంఘంలో తిరుమలరావు స్టైండా వెంకటనారాయణ (మాజీఎం. పి.) ఎస్. బి. పి. పట్టాభి రామారావు (ఎం.పి.) ఎస్. పి. టి. కె. సూర్యనారాయణ (జిల్లాపరిషత్ అధ్యక్షుడు) శ్రీ ఎల్. తిరుపతిరావు (ఎం. ఎల్. సి.) బిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎ. యాగ్ల సూర్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) ఉన్నారు. ఈ సన్మాన సభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. విద్యాముంత్రి శ్రీ పిందాని వెంకటకృష్ణారావు ప్రారంభోపన్యాసం చేస్తారు.

కాకినాడ కాలేజి విద్యార్థుల సమ్మె

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 7: పి. ఆర్. కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించాలని కోరుతూ, ఆర్ట్స్ కాలేజీల విద్యార్థులు సమ్మె ప్రారంభించి ఇవాళటికి నాలుగు రోజులు. డిసెంబరు 3 నుంచి 11 వరకూ సమ్మె సాగిస్తామని విద్యార్థులు నోటీసు ఇచ్చినట్లు పి. ఆర్. కాలేజీ అధికారులు చెప్పారు. డిసెంబరు 3వ తేదీన తరగతులకు హాజరుకాని ఇండస్ట్రియల్ ట్రయినింగ్ విద్యార్థులు నిరవధికంగా సమ్మెచేయాలని తీర్మానించుకొన్నారు. స్కాలర్‌షిప్‌లు, స్టయిఫండ్ పెంచాలని, హాస్టల్‌లో కాస్మొటిక్స్ షాప్ ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పని చేయటానికి ప్రారంభించాలని తమ కోరికలని ఐ.టి.ఐ. విద్యార్థి యూనిట్ కార్యదర్శి శ్రీ డి.వి.సి. ఎస్. ప్రసాదు తెలియజేస్తున్నారు.

పి. ఎస్. స్కూల్ కళాశాలలో డిసెంబరు 3వ అర్ధ సంవత్సరం పరీక్షలు జరిగాయి. దాని 4వ తేదీనుంచి విద్యార్థినులు, ఆర్ట్ కాలేజి విద్యార్థుల సమ్మెలో పాల్గొనడంవల్ల 4వ తేదీ నుంచి పరీక్షలు జరగడంలేదు. ఆంధ్ర సాలిడెరిటీ 4వ తేదీ వరకు బాగానే పనిచేసింది. కాని నిన్నటి నుంచి ఆ విద్యార్థులు కూడా సమ్మెలో చేరారు. కాలేజీ విద్యార్థుల ప్రవర్తన, సర్టిఫికేట్లు, హైస్కూలు విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కూడా ముప్పు తరగతులకు హాజరుకాలేదు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, డిసెంబరు 7: విశాఖ ఉక్కుఫ్యాక్టరీనిర్మాణం జాగుకుకుసమ్మతి సూచకంగా ఇక్కడ ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు 2, 3 తేదీలలో తరగతులకు గైర్ హాజరయ్యారు. 6 వ తేదీవరకు సమ్మెను కొనసాగించుటకు తీర్మానించారు. విద్యార్థులు సమావేశంలో ప్రత్తి శేషయ్య ఉపన్యసించారు.

స్థానిక హిందూ హైస్కూలు విద్యార్థులు ప్రభుత్వ, పరిషత్ హైస్కూలు విద్యార్థులు సస్పెన్ పరీక్షలనుంచి ఒక్కొక్కటీ మాత్రమే నిర్వహించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు.

రాజమండ్రిలో

"(స్వకీయ విలేఖరి")

రాజమండ్రి, డిసెంబరు 7: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సత్వర నిర్మాణం కోరుతూ విద్యార్థి సంఘాలు, కార్యకరణ సమితి పిలుపు మేరకు, మొన్న ఈ పట్టణంలోగల అన్ని విద్యా సంస్థలలోని ప్రభుత్వ కళాశాలలో తప్ప— విద్యార్థులు సమ్మెచేశారు. కళాశాలల్లో ట్యూషన్ పని, ప్రభుత్వ కళాశాలలో మాదిరి తగ్గించాలని, జూనియర్ స్టాఫ్ ద్వారా పోట్ పుస్తకాలు అమ్మాలని కూడా విద్యార్థులు కోరుతున్నారు.

తణుకులో

తణుకు, డిసెంబరు 7: ఉక్కు ఫ్యాక్టరీ సత్వర నిర్మాణము కోరుతూ విద్యార్థులు సమ్మె చేయడం తణుకులోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులు అందరూ ప్రశాంతంగా సమ్మె చేశారు. సమ్మెలో శ్రీ ఉప్పాడి ఇంద్రయ్య ద్వారా ప్రభుత్వ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మరియు హైస్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

బందరులో నిరాహారదీక్షలు

బందరు, డిసెంబరు 7: యువజన సమాఖ్య, విద్యార్థి సమితుల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యానికి నిరసనగా కోరుతూ సెంటరులో సామూహిక నిరాహార దీక్ష 15 మంది కొనసాగించారు. సాయంత్రం ఊరేగింపు జరుపుతూ ఆందోళనకారులు ప్రదర్శనలు నిర్వహించారు.

విజయనగరం అభివృద్ధికి కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు

(స్వకీయవిలేఖరి)

విజయనగరం, డిసెంబరు 7: విజయనగరాన్ని బహుముఖంగా అభివృద్ధిచేసేందుకు కార్యక్రమాలకు అనుగుణంగా స్థానిక ముఖ్యులు పెద్దలు [illegible] శ్రీ బి. సీతారామరావు నవంబర్ 30 వ తేదీన ఇచ్చిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కొన్ని ముఖ్యమైన తీర్మానాలు చేశారు.

స్థానిక సిల్వుమార్కెట్ (పిష్‌మార్కెట్) దగ్గర నిర్మించబడ్డ [illegible], అగ్నిమాపకదళ కార్యాలయం, మాతా శిశుసంరక్షణ కేంద్రం (మదర్ అండ్ చైల్డ్ సెంటర్)లకు ఉత్తరనిర్మాణం జరిగి "సర్కిల్ గ్రౌండ్" అను పేరుతో వ్యవహరించబడుతున్న ఖాళీ స్థలానికి (కె. ఎస్. వార్డులోని టి. ఎస్. నెంబరు 442)కు "ఆధునిక పర్యాటక కేంద్ర సహిత కార్యాలయం" (మోడరన్ షాపింగ్ సెంటర్ కమ్ ఆఫీసు కాంప్లెక్స్)గా అభివృద్ధి చేసి అందు దిగువభాగంలో షాపులను, మొదటి అంతస్తులో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను, రెండవ అంతస్తులో పురపాలక సంఘ కార్యాలయాన్ని నిర్మించడం, ప్రస్తుత పురపాలక సంఘ కార్యాలయ పరిసరాలను (కె.ఎస్. వార్డులోని టి. ఎస్. నెంబరు 935) "పర్యాటక కేంద్ర సహితమైన ఆహార విహార విశ్రాంతి భవనం" (షాపింగ్ సెంటర్ కమ్ రెస్టారెంట్) దిగువభాగంలోను, చలనచిత్ర ప్రదర్శనశాల సహితమైన వసతి గృహాన్ని" (నిదానాధిదుంగుల [illegible] హాలు) మొదటి అంతస్తులోను [illegible] చేయడం, ఈ నిర్మాణాలకవసరమైన అప్పులను ప్రభుత్వం [illegible] గాని, జిల్లా ఫీనాన్స్ సంస్థ నుండి గాని, స్థానిక సంస్థలు [illegible] ద్వారా గాని, లేక షెడ్యూల్డ్ బ్యాంకులు [illegible] గాని అప్పులు సమీకరించుటకు, [illegible] ఏర్పాటు ప్రణాళిక సంస్థలకు (టౌన్ ప్లానింగ్ అథారిటీస్)కు పట్టణ అభివృద్ధి పథకాలను [illegible] సమర్పించి [illegible] (అక్టోబరు 20వ తే.) పురపాలక పరిషత్తు సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ మ్యునిసిపల్ అడ్మినిస్ట్రేషన్) కార్యాలయ పిట్టేరు హామీపత్రం ఇచ్చి [illegible] లభ్యపరిచడం [illegible] తీర్మానంలో ప్రధానంగా ఉన్నాయి.

ఈ సంస్థలలో స్థానిక [illegible] ఆధ్వర్యంలో కేంద్రం (కమ్యూనిటీ సెంటర్) నిండి కలిగి ముఖద్వారపు కూడలి పరిసరాలు పిండకపు స్థలములను అభివృద్ధిపరచి ప్రస్తుతరహదారిని విస్తృతంచేసి అక్కడ ఒక రాకపోకలను అదుపుచేసే ట్రఫిక్ ఐలెండ్ ను నెలకొల్పుటకు అనువుగా అనుమతించమని మహారాజా ఆంధ్ర నారాయణ్ కళా విజ్ఞానశాస్త్ర సంఘ అధ్యక్షులు (చైర్మన్ ఆఫ్ ట్రస్టీస్ కమిటీ) విజయనగరం రాజా వారిని అభ్యర్థించడానికి కూడా తీర్మానం చేయబడింది.

శక్తి కోసం కొందరు వేడిగావుండే పానీయం కోరతారు.

కొందరు చల్లని స్ఫూర్తినిచ్చేది కావాలంటారు.



శక్తినిచ్చే, స్ఫూర్తినిచ్చే పానీయం ఇదుగో. అందులో అంత తక్కువ ఖరీదులో.

(వేడిగాగాని చల్లగాగాని తాగండి)

రుచిగల గ్లాక్సోస్-డిని నీటిలో, పాలలో, పండురసంలో కలపండి, లేదా చెంచాతో నూటిగా తీసుకోండి. గ్లాక్సోస్-డి పోయిన శక్తిని యిచ్చి స్ఫూర్తినియిస్తుంది. రెండుసిండుగావున్న చిన్న చెంచాలు తీసుకుంటే చాలు, నిమిషాలలో పోయిన శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోవారి వస్తువు
గ్లాక్సోస్-డి®
తక్షణ శక్తి కోసం!

THE INDIAN NAVY offers you a bright career

if you are a young, intelligent and adventurous bachelor with character and integrity.

TAKE A PERMANENT COMMISSION IN SUPPLY & SECRETARIAT BRANCH

QUALIFICATIONS:
Degree in Arts/Commerce/Science.

DESIRABLE:
Law Degree, Accounts experience.

DUTIES:
Pay & Accounts, Stores, Provisions, Clothing, Catering, Secretariat work, etc.

EMOLUMENTS:
Acting Sub Lieutenants on entry get approx. Rs. 935 p.m. and liberal perquisites.

AGE:
19½—25 years as on 8.9.'75 when training commences.

LAST DATE for receipt of applications is January 20, 1975.

Apply for application form with self-addressed envelope (23 cm x 30 cm) before December 29, 1974 giving (a) date of birth, (b) qualifications and (c) marital status.

DIRECTOR OF PERSONAL SERVICES, NAVAL HEADQUARTERS, DHQ PO, NEW DELHI-110011.

davp 74/299

డా॥ రాయ్ (సెక్సు స్పెషలిస్టు)

నూతన ప్రఖ్యాతి 24 సంవత్సరాల అనుభవం.

మగ, స్త్రీలందరకు కోల్పోయినటువంటి మరియు సమస్యలు రాంబాణ ఔషధములతో సుఖదాంపత్యజీవితం పొందండి.

ప్రతిరోజు ఉ. 8 నుండి 1, సా. 4 నుండి 9—30వరకు

రాయ్ మెడికల్ హాల్

ఆలిండియా టాకీస్ ఎదురు, గాంధీనగర్, విజయవాడ—3. ఫోన్:74658

సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు

(సెక్సు స్పెషలిస్టు) N.D. F.R.F.U.(CEYLON) R.A.M.P.

నవజ్యోతి పేట, వన్నెకట్టియారోడ్, విజయవాడ 2 (A.P.)

ఎదురుచూడనవసరంలేదు

మొజాయిక్ టైల్స్

ఇప్పుడు రెడీ స్టాకు నుండి వెంటనే లభిస్తున్నవి.

నం. 43930కు ఫోన్ చేయండి

రేడియో మాస్కో

పిలుపు

భారత దేశంలోని శ్రోతలకు ప్రతి రోజు రేడియో మాస్కో కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది.

తెలుగు:

సమయము (Ist)	మీటరుబ్యాండ్
17.30-18.00	16,19,25
20.00-20.30	19,25,31,41

రేడియో మాస్కో కార్యక్రమాల వివరాల గురించి భారతదేశంలో గల రేడియోమాస్కో కరస్పాండెంటుకు,

వైటరి ల్యాషెంకో,

F-6/6, వసంత్ విహార్,

న్యూఢిల్లీ—110057

అను చిరునామాకు వ్రాయండి.

స్నోర్ టి

అత్యుత్తమ సువాసన మరియు రుచికరమైనది

ఎగుమతిదారులు:

పసో ఏజన్సీస్, మెయిన్ రోడ్, ఓరియంటల్ ఏజన్సీలకు సంప్రదించండి.

సంక్రాంతికి విడుదల!



* తాజా సమాచారం లో వివరాలు *

మాకు తెలుసు! మీరు బాలాకాలంగా మంచి సాగటానికోసం ఎదురుచూస్తున్నారు. వారు ఫాషన్లు అభిరుచులు ఎప్పటికప్పుడు మారిపోతున్నా తెలుగులో మీటర్లకు అనుగుణంగా అయిన మాగ్ తేడు మీటర్లకి కొన్ని చేరు బయటకి సంక్రాంతి నుండి స్నిత రాబోతున్నది. తాజాగా బాగుంటే ఆదరించండి బాగుండకపోతే మామూలాయండి. మీ అభిరుచులు మా పాలసీ!! మీ టెస్టు + నవీనత్వం = స్నిత.

స్నిత హాట్ కెనీ రూపాయలు 100

స్నిత వాట్ కెనీ రూపాయలు 150

CREPS

సెలవు (తెలుగు సినిమా) ... సంగతి మాకు పంపిస్తారు ... ?

ఏజన్సీ వివరములకు సంప్రదించండి! ప్రగతి న్యూస్ ఏజన్సీస్, ఫోన్ నెం. 61183.

నేచురల్ ఫర్టిలైజర్సు

పేరేచర్ల-గుంటూరు (వారి)

'ఫెచ్ మోర్'

ఆర్గానిక్ ఎరువులు

(ఆర్గానిక్ మెన్యూరు మరియు ఆర్గానిక్ యూరియా)

అన్ని రకముల దేశాలు. అన్ని రకముల పైర్లకు ఎన్నిక చేయబడిన సేంద్రియపు ఎరువులు. ధర తక్కువ. ఫలితమెక్కువ. ఆరోగ్యమైనదంటుకు, అధిక దిగుబడికి అత్యధికమైన సలహాలకు సంప్రదించండి. 'ఫెచ్ మోర్' ఆర్గానిక్ ఎరువులవాడండి. ఎరువులు ఎంత పేరొన్నది సమస్యవాడు. 'ఫెచ్ మోర్' ఎరువులు వాడి చూడాలా అన్నది ప్రశ్న? తెలంగాణా, రాయలసీమ ఏరియానుండి తాలూకా వైజు డీలర్సు, జిల్లావారు, పిర్యా ఆఫీసర్లకు సంప్రదించండి.

జీవితంలో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే అనేక మధుర క్షణాలుంటాయి

తలనొప్పి మూలంగా మీ ఆనందాన్ని పాడుచేసుకోవద్దు

2 ఆస్ప్రో తీసుకోండి

మైక్రోఫైన్డ్ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తొలగించును

ASPRO Nicholas

చీడలేకాదు సస్యరక్షక మందులు కూడా సక్రమముగా ఉపయోగించనిచో మీ పొగాకు పంటను నాశనం చేస్తాయి.

రైతులకు సలహాలు

మన పొగాకును దిగుమతి చేసుకొంటున్న అనేక దేశాలకు సస్యరక్షక మందుల అవశేషాలు కలిగించే ప్రమాణం మన్నంగా తెలుసు. ఈ కారణంగా వారు దిగుమతి చేసుకొంటున్న పొగాకును అవశేషాలకై పరీక్షిస్తున్నారు. అందువలన ఆమోదించిన సస్యరక్షక మందులను సరియైన గాఢత మోతాదులలో అవసరము కలిగినప్పుడు మాత్రమే ఉపయోగించి వీలైనంత తక్కువ అవశేషాలు కలిగిన పొగాకును ఉత్పత్తి చేయుటయే మనకు శ్రేయస్కరము.

కొద్ది సస్యరక్షక మందులు మాత్రమే పొగాకుపై ఉపయోగించవచ్చును. ఈ కొద్ది మందుల విషయంలో కూడా హెచ్చు అవశేషాలను సమ్మతించరు. క్లోరినేటెడ్ హైడ్రో కార్బన్‌కు సంబంధించిన సస్యరక్షక మందులు పొగాకుపై వాడుటకు ఆమోదింపబడ లేదు. సస్యరక్షక మందులు ఆకులపై పొడి రూపములో ఉపయోగించినచో (ఆమోదించినవి కూడా) ఈ ఆకు కొనుగోలుకు పనికిరాదని త్రిప్పి వేయటానికి వారితీయవచ్చు.

పంటపై వాడిన సస్యరక్షక మందుల కారణంగానే కాకుండా గాలి ద్వారా ఎగిరివచ్చి మీ పొలంలో పడుటవలన, ప్రక్క పొలములో నిర్దిష్టముగా మందు పిచికారి చేయుట/పొడి రూపములో చల్లుటవలన కూడా మీ పొగాకులో సస్యరక్షక మందు అవశేషాలు హెచ్చు అవుతాయి. అంతేకాకుండా హెచ్చు మోతాదులో అతి నిరోధకమైన సస్యరక్షక మందులు ఉపయోగించిన పొలములో పొగాకు పండించినప్పుడు కూడా ఆమోదింపబడని హెచ్చు అవశేషాలు కలిగిన పొగాకు దిగుబడి అయ్యే అవకాశం ఉంది.

సూచన: పైనుదహరించిన సస్యరక్షక మందులలో సూచించని ఏ మందు గురించైనా వివరములు కావలసినవారు రాజమండ్రిలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ వారినిగాని, ఐ.ఎల్.టి.డి. పరిశోధనా శాఖా సిబ్బందినిగాని సంప్రదించండి.

ఈ క్రింది సూత్రములను పాటించినచో పొగాకు పంటలోని సస్యరక్షక మందుల అవశేషములను తక్కువ స్థాయిలో నుంచవచ్చును.

1. చీడలు, తెగుళ్ళను నివారించే అన్ని కృషి పద్ధతులను అమలు జరపండి. వీటిలో నారు తీత అయిన వెంటనే నారు మళ్ళను తీసి వేయుట, పొగాకు పంట అయిన తర్వాత ఎండిన కాడలను సక్రమముగా నాశనము చేయుట, పంట మార్పిడి, వేసవిలో పొలము దున్నుట, ఆరోగ్యమైన, బలమైన నారును ఉపయోగించుట, చీడలు, తెగుళ్ళ సోకిన మొక్కలను పొలము నుండి పెరికి నాశనము చేయుట, తలకొక్కటి రెడ్డ తీయుట మొదలైనవి అవలంబించి, చీడలు, తెగుళ్ళవలన కలుగు నష్టాన్ని తగ్గించవచ్చు.

2. చీడ చాలా స్వల్పంగా కనిపించినప్పుడు, అది హెచ్చుగా వృద్ధి చెందనప్పుడు, తొందర పడి పొలమంతా సస్యరక్షక మందులనుపయోగించవద్దు. ఉదాహరణకు లద్దె పురుగును చేతితో ఏరి నాశనము చేయవచ్చు.

3. పేనుబంక పొలములో కనిపించినచో చీడ సోకిన మొక్కలకు మాత్రమే మందు చల్లవలెను. పూర్తిగా నిర్మూలనకు సాధ్యము కాదని గమనించి సన్నగు మాత్రమే పొలమంతా మందును వాడండి.

4. హెచ్చు మోతాదులో సస్యరక్షక మందులు ఉపయోగించే ప్రక్క, మిరప చేనులు పొగ తోటకు, ప్రక్క మంచి వాటిపై నుపయోగించే మందులు మీ పంటపై పడకుండా నుండుటకు తగు జాగ్రత్తలను తీసుకొనవలెను.

5. ఎక్కువ కాలము నాశనము కాని సస్యరక్షక మందులను హెచ్చు మోతాదులో ఉపయోగించిన పొలములో పొగాకును సేద్యము చేయవద్దు.

6. సస్యరక్షక మందులను సరిసమానముగా పిచికారి చేయుటకు మీ స్ప్రేయర్‌ను బాగుచేసి ఉంచుకోండి.

7. సిఫారసు చేసిన కన్న గాఢముగా కాని, హెచ్చు మోతాదులో గాని అనవసరముగా ఉపయోగించవద్దు.

8. పిచికారి చేయుటకు ముందు ఈ మందు కలిపిన ద్రవమును పూర్తిగా కలపండి. పిచికారి చేయునప్పుడు కూడా మధ్య మధ్య కలపడం మంచిది.

9. బలమైన గాలులు వీచునప్పుడు మందును పిచికారి చేయవద్దు.

10. మొక్కలోనికి పోయి పనిచేయు క్రిమిసంహారక మందులు (సిస్టమిక్) ఉపయోగించినప్పుడు మొక్క పైభాగములోని కొద్ది ఆకులకు మాత్రమే పిచికారి చేయవలెను.

11. ఆకు తీతకు, ఆఖరి సారి మందు వాడకానికి సుమారు పక్షం రోజులు ఖాళీ ఉండేటట్లు చూచుకోవలెను.

పొడి రూపములోనున్న సస్యరక్షక మందులను పొగాకుపై ఉపయోగించరాదు.

క్రిమి సంహారక మందులన్నియు విష పూరితము లైనవి. తనుక ఉత్పత్తిదారుల సలహాలను తగు జాగ్రత్తగా అనుసరించవలెను.

హెచ్చు కాలము తమ శక్తిని కోల్పోనటువంటి డి.డి.టి., టి.డి.ఇ., ఐ. హెచ్. సి., టోక్సాఫెన్, ఆల్డ్రిన్, డైఎల్డ్రిన్, ఎండ్రిన్ మొదలైన క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్ తెగకు చెందిన సస్యరక్షక మందుల అవశేషాలుగల పొగాకు అమ్ముటకు సాధ్యముకాదని గుర్తుంచుకోండి.

పూర్తి సమాచారం కోసం ఐ.ఎల్.టి.డి. వారి విస్తరణ శాఖలో గాని, రాష్ట్ర వ్యవసాయ శాఖలో గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల సహకారం కోసం

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

వారిచే ప్రచురింపబడినది.

ఐ.ఎల్.టి.డి. పొగాకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులకు మూలాధారము.

పరహనుమాన్‌గా హెర్క్యులెస్ నటించిన... రాజేష్ పిక్చర్స్ సమర్పించు హెబ్బులి వాడియా వారి

హనుమాన్ విజయం

ఫుల్ ఈస్ట్‌మన్ కలర్

నార్త్‌లో..... రజతోత్సవాలు జరుపుకుంటున్న మహత్తర పౌరాణిక చిత్రం!.... ఇప్పుడు బాబూభాయ్ మిస్త్రీ దర్శకత్వంలో... అధిక ధనవ్యయంతో తెలుగులో నిర్మించిన నూతన ఈస్ట్‌మన్ కలర్ చిత్రం!

రచన: రుద్ర

నిర్మాత: గుమ్మళ్ల లక్ష్మణరావు

సంగీతం: గోపాలం

డిసెంబర్ 13 న

బ్రహ్మాండమైన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం—

పూర్ణా రిలీజ్

NAVRANG

పాత్రధారులు: శోభన్, నిర్మాతలు: డి. రామానాయుడు, శ్రీ రామా ... తూర్పు గోదావరి, ప్రింట్: శ్రీరామం ఫిల్మ్స్: వెంకటాద్రి ఫిల్మ్స్, రాజమండ్రి.